క్లుప్తంగా

బాధిత రైతులను ఆదుకుంటాం



రాయపర్తి : కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి, వేరుశనగ, తదితర పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. మండలంలోని మైలారం శివారులో వ్యవసాయ కూలీలు, రైతులతో మంగళవారం ఆమె మాట్లాడారు. పంటల నష్టాన్ని ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో అంచనా వేయిస్తోందని తెలిపారు పూర్తిస్థాయి నివేదికలు వచ్చాక ప్రభుత్వం పరిహారం అందిస్తుందని చెప్పారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. తొలుత పంటల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు రూ.500 చొప్పున ఆర్థికసాయం అందించారు.

జూనియర్ కళాశాలకు బోర్డుల బహూకరణ



సంగెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తరగతి గదుల కోసం నూతన బోర్డులను ఆ కళాశాల అధ్యాపకులు మంగళవారం బహూకరించారు. కళాశాలలో పార్ట్‌టైం అధ్యాపకులుగా పని చేస్తూ రెగ్యూలరైజ్ అయిన అధ్యాపకులు అనిల్‌కుమార్, నాగరాజు, కుమారస్వామి, బుచ్చిరెడ్డి, యాకసాయిలు, కుమారస్వామి, మాధవి, రాథీ కలిసి ప్రిన్సిపాల్ మాధవరావు చేతుల మీదుగా బోర్డులు అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడారు. అధ్యాపకులు బోర్డులు బహూకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సన్మానం



పర్వతగిరి : అంబేడ్కర్ సంఘం యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన జిల్లా శ్రీనివాస్‌ను మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, నాయకులు మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా శ్రీనివాస్ మాట్లాడారు. సంఘం అభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, భాస్కర్, సాంబయ్య, పోకల శంకర్, వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దీక్ష విరమణ



గీసుకొండ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షను రజక రిజర్వేషన్ పోరాట సమితి (ఆర్ఆర్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే విరమించారు. కుమార్ ఆరోగ్యం క్షీణిస్తుండడంతో ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి హక్కులను సాధించుకుందామని నచ్చజెప్పారు. మంగళవారం నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కార్యక్రమంలో బీసీ ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్, నాయకులు వెంకట్రాములు, రాజమౌళి, సదానందం, తిరుపతి, పటేల్ వనజ, చింతం ప్రవీణ్, కేడల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన వరంగల్ నగర మాజీ కార్పొరేటర్ పిన్నింటి దశరథ రామారావు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మంగళవారం పరామర్శించారు. తొలుత దశరథ రామారావు చిత్రపటానికి నివాళులర్పించారు.

బియ్యం సాయం

రాయపర్తి : మండలంలోని పెర్కవేడుకు చెందిన వేల్పుల మల్లయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు మంగళవారం 50 కేజీల బియ్యం సాయంగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాషబోయిన సుధాకర్, అమ్జద్ పాషా, నిమ్మల రాజు, రఫీ, పుట్ట అశోక్, కొమ్ము యాదగిరి, పబ్బాల సాయిలు, తోటకూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సంగెం : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి, రజక సంఘం నాయకులు



నర్సంపేట : మునిసిపల్ కార్యాలయంలో..

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

సంగెం : వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి ప్రకాశ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో రజక సంఘం మండల గౌరవ అధ్యక్షుడు మునుకుంట్ల మోహన్, అధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకట్రాజం, ఉపాధ్యక్షులు అల్లునూరి రమేశ్, కొండ్రాతి పాణి, ప్రధాన కార్యదర్శి యువరాజు, నాయకులు రాజేంద్రప్రసాద్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజని కిషన్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు యువరాజు, జాగృతి జిల్లా అధ్యక్షుడు మల్లేశ్, కౌన్సిలర్లు పాషా, శ్రీదేవి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, నాయకులు గడ్డమీది బాలకృష్ణ, రాజు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండలో నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం బ్రాంచి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య, స్థానిక ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ దబ్బెట నర్సింహులు, సభ్యులు నాగెల్లి ఉప్పలయ్య, గటిక స్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దబ్బెట యాలాద్రి, సూరయ్య, కొమ్మాలు, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

వర్ధన్నపేట : పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఐలమ్మ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లందుల సాంబయ్య పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. పట్టణంలో, ఇల్లందలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, రజక జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలిశాల రాజేశ్, నాయకులు వెంకటయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : మండలంలోని ధర్మారంలో నవోదయ రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టికొప్పుల రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గట్టికొప్పుల రాజు, దుపాకి సంతోష్, రాంకుమార్, గట్టికొప్పుల సదానందం, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్‌లో ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి ఆ పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దేవి, ఉపాధ్యాయులు శిరీష, గీత, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని ముద్దునూరులో ఐలమ్మ విగ్రహానికి స్థానిక రజక సంఘం అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, నాచినపల్లిలోని బొడ్రాయి సెంటర్ చిత్రపటానికి శివాజీ, సుధాకర్, రాము, తిరుపతి, రాజేందర్ నివాళులర్పించారు.



వర్ధన్నపేట : నివాళులర్పిస్తున్న సాంబయ్య



నల్లబెల్లి : నివాళులర్పిస్తున్న కుమారస్వామి

రాయపర్తి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భూక్య సమ్మయ్య, మహమూద్, చిర్ర మల్లయ్య, ఉల్లెంగుల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని సీపీఐ, రజక సంఘం వేర్వేరు నిర్వహించాయి. కార్యక్రమాల్లో నాయకులు రామారపు వీరస్వామి, రామారపు రాము, బొడ్డుపల్లి రాజు, మోరపాక విజేందర్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి అభ్యుదయ వాదుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ చింతకింది కుమారస్వామి, రజక సంఘం మండల అధ్యక్షుడు ధర్మారం సాంబయ్య, ప్రధాన కార్యదర్శి రాపాల లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

● ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

సంగెం : గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండల కేంద్రంలో శాంతి మండల సమాఖ్య సభ్యులకు మంగళవారం ఆయన చెక్కులు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా రుణాలు అందజేసి మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గేదేలపెంపకం కోసం 108, వివిధ జీవనోపాధి కోసం 593 యూనిట్లను, 2000 కోడిపిల్లలను ఆరు వారాలు పెంచి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ప్రీమియం లేకుండా మహిళలకు రూ.10 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నామని చెప్పారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ అనిల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

శుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ

దుగ్గొండి : వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ వైద్యులు మురళీ, చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని వెంకటాపురంలో మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరంలో వైద్యనిపుణులు వెంకటాపురం, రేబల్లె, దుగ్గొండి, శివాజీనగర్ గ్రామాలకు చెందిన సుమారు 400 మంది రోగులకు బీపీ, షుగర్, రక్త, తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీ, చంద్రశేఖర్ మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ వైద్యులు రాజు, అర్జున్‌రెడ్డి, పార్వతి, అక్షిత, దివ్య, జ్యోతి, వాసవి, స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని వైద్యులు కిరణ్‌రాజ్, భరత్‌కుమార్, పృథ్వీరాజ్, వనమాల, దుర్గారాణి, పీహెచ్‌సీ సిబ్బంది సలోమి, సాంబయ్య, సబిత, చాణక్య పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని అయోధ్యనగర్, భద్రుతండాలో నిర్వహించిన వైద్యశిబిరంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, పల్లె దవాఖాన వైద్యులు సతీశ్, రాకేశ్, రుచిత మాట్లాడారు. నీటి నిల్వలుంటే మలేరియా, డెంగీ, ప్రబలే ప్రమాదం ఉందన్నారు. భద్రుతండాలో డెంగీ పాజిటివ్ కేసులు నమోదు కావడంతో టిమోపాస్, పైరిత్రమ్ పిచికారీ చేయించారు. నీటి నిల్వలున్న చోట ఆయిల్ బాల్స్ వేయించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది దామోదర్‌రెడ్డి, గొడిశాల భాస్కర్, రాంప్రసాద్‌రెడ్డి, విజయరాణి, వినోద, తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండి : రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



నర్సంపేట : వినాయకుడి పూజలో పద్మప్రసాద్



రాయపర్తి : గట్టికల్‌లో పూజిస్తున్న ఝాన్సీరెడ్డి

బీజేపీ పాలనతోనే దేశ సమగ్రాభివృద్ధి

నర్సంపేట/చెన్నారావుపేట/దుగ్గొండి : బీజేపీ పాలనతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి తెలిపారు. నర్సంపేటలోని 3వ డివిజన్ పరిధిలోని వల్లభ్‌నగర్‌లో పట్టణ కమిటీ అధ్యక్షుడు శీలం రాంబాబు, చెన్నారావుపేట మండలంలోని లింగాపురంలో పార్టీ మండల అధ్యక్షుడు దుంకదువ్వ రంజీత్, దుగ్గొండి మండలంలోని స్వామిరావుపల్లిలో మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కార్యక్రమాలకు రాణాప్రతాప్‌రెడ్డి అతిథిగా పాల్గొని పలువురికి సభ్యత్వాలు అందజేసి మాట్లాడారు. అన్ని బూత్‌ల్లోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా సాగిస్తున్న పాలన చూసి సభ్యత్వం తీసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమాల్లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, అజ్మీర శ్రీను, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భానోతు వీరన్న, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంటు కోకన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు జుర్రు రాజు, బోడ గోల్య, ప్రధాన కార్యదర్శులు గూడూరు సందీప్, కొంపెల్లి రాజు, పాదిల్ల రామచందర్, ఠాకూర్ విజయ్‌సింగ్, రాధాకృష్ణ, పృథ్వీ, విజయ్, మోకిడే ప్రభాకర్, రాజు, నూతనకంటి శ్రీనివాస్, లింగన్న, నవీన్, సందీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : సభ్యత్వం ఇస్తున్న రాణాప్రతాప్‌రెడ్డి

ఈడబ్ల్యూఎస్ వర్తింపజేయాలి

నర్సంపేట : విద్య, ఉద్యోగం, ఇతర రంగాల్లో అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ వర్తింపజేయాలని తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో నాయకుడు కంది గోపాల్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశానికి జైపాల్‌రెడ్డి అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లోనూ పేద రెడ్డి కులస్తులు తీవ్ర వెనుకబాటుకు గురవుతున్నారని తెలిపారు. కుల ప్రాతిపదికన కాకుండా పేదరిక ఆధారంగా రిజర్వేషన్ సాధించే దిశగా అనేక ఏళ్లపాటు ఓసీ సంఘాలు చేసిన పోరాట ఫలితంగా అగ్రవర్ణ పేదలకు కేంద్ర ప్రభుత్వం పది శాతం రిజర్వేషన్ కల్పించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం మెడికల్ కాలేజీలో 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, మాధవరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చోరీకి గురైన ఆటో స్వాధీనం

ఖానాపురం : చోరీకి గురైన ఆటోను యువకులు స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన రఘు వాటర్ ప్లాంట్ నుంచి ఆటో చోరీకి గురైంది. ఈ క్రమంలో బాధితుడు రఘు పరిచయస్తుల ద్వారా ఆటోను గుర్తించేందుకు ప్రయత్నించాడు. ఆటో నర్సంపేట దిశగా వస్తున్నట్లు గుర్తించిన రఘు స్నేహితులు ఖానాపురం మండలానికి చెందిన ఆదర్శ యూత్ క్లబ్ బాధ్యులకు సమాచారం అందించడంతో వారు ఆటోను గుర్తించి ఆపే ప్రయత్నం చేశారు. చోరీకి చేసిన వ్యక్తి ఆటోను పాకాల దిశగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా ఆదర్శ యూత్ క్లబ్ బాధ్యులు వడ్డె రాజశేఖర్, బండి చందు, తదితరులు ఆయకట్టు రోడ్డు వైపు ఉన్న గీత కార్మికుడు సదానందంకు సమాచారం అందించి ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆటోను పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. యువకులను ఎస్సై అభినందించారు.

ఆర్థికసాయం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గుంటూరుపల్లికి చెందిన మస్తాన్ బీ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రూ.5 వేల సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుగులోతు శ్రీను, బండారి రమేశ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోటూరి రవి, మాజీ ఉపసర్పంచ్ ఎర్ర లింగయ్య, నాయకులు కొమురయ్య, అల్లి రవి, చుండు ప్రశాంత్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణపతి నవరాత్రులు



నెక్కొండ : అన్నదానం చేస్తున్న రంజిత్‌రెడ్డి, సీఐ

నర్సంపేట : నర్సంపేటలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి మంగళవారం కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, పోచమ్మ యూత్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్‌శర్మ తులసి మాలలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కళ్యాణి సతీశ్, రమాదేవి రాజు, సుమతి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలో పద్మశాలీ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీగణపతి మహారుద్ర హోమం నిర్వహించారు. బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కంభంపాటి ప్రతాప్ పాల్గొని పూజ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్, పద్మశాలీ సంఘం పట్టణ కమిటీ సంఘం అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడు కరుణించాలి

రాయపర్తి : పాలకుర్తి నియోజకవర్గ ప్రజలను విఘ్నేశ్వరుడు కరుణించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని గట్టికల్‌లోని వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట : దీపారాధన చేస్తున్న భక్తులు


అన్నదానం మహాదానం

నెక్కొండ : అన్నదానం మహాదానమని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, స్థానిక సీఐ చంద్రమోహన్ అన్నారు. మండల కేంద్రంలో యువత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని రంజిత్‌రెడ్డి, సీఐ చంద్రమోహన్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, తదితరులు పాల్గొన్నారు.

గణపతికి దీపారాధన

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో 1001 దీపాలతో లింగాకారంలో దీపాలంకరణ చేసి స్వామి వారికి దీపారాధన చేశారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు జోగుల సంపత్, తాండ్ర రాజశేఖర్, మైదం వెంకటేశ్, మంద శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రహేలా, తదితరులు

నెక్కొండ : ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా సమాజంలోని ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రహేలా తన్వీర్ కోరారు. ఆశ డే సందర్భంగా సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ఎయిడ్స్ నిర్మూలన కరపత్రాలను ఆమె మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఎయిడ్స్‌పై అపోహలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. బాధితుల పట్ల వివక్ష చూపవద్దని చెప్పారు. ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణే మార్గమని తెలిపారు. ఎయిడ్స్‌పై విస్తృత ప్రచారంలో భాగంగా గ్రామస్థాయిలో అవగాహన కల్పించే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించే దిశగా సమాజంలోని విజ్ఞానవంతులు, మేధావులు ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆకాంక్షించారు. ఎయిడ్స్ బారిన పడిన వారికి ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందించడంతోపాటు ఆర్థికసాయం అందిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, సంస్థ అవుట్‌రీచ్ వర్కర్ రేణుక, ప్రతినిధులు లక్ష్మి, విజయ్, సరిత, తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలి

ఖానాపురం : ఎడతెరిపి లేని వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వరి, మొక్కజొన్న, తదితర పంటలకు సంబంధించి బాధిత రైతులకు ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, మాజీ ఎంపీపీ ప్రకాశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తిమాటుతండాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మిర్చి, తదితర పంటలను నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటనర్సయ్య, ప్రకాశ్‌రావు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న పంటలపై సర్వే చేయించి నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. తడిసిన పంటలపై వ్యవసాయ అధికారులతో సర్వేలు చేయించాలన్నారు. బాధిత రైతులను ఆదుకునేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు. రైతులు పంటలు నష్టపోయిన తీవ్ర వేదనకు గురవుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. పెట్టుబడి కోసం చేసిన అప్పులకు వడ్డీ సైతం చెల్లించలేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలు, సుమన్, మౌలానా, నరేశ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ధ్యేయం



పెర్కవేడులో నగదు అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : ప్రజలకు సేవ చేయడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ధ్యేయమని వ్యవస్థాపకుడు, ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మైలారం, పెర్కవేడు, రాయపర్తి, గణేశ్‌కుంటతండా, రావులతండా, విద్యానగర్‌తండా, జేతురాం తండాలోని వినాయక విగ్రహ కమిటీలకు విగ్రహాల కోసం మంగళవారం ఆయన రూ.5 వేలు, రూ.3 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. వినాయక విగ్రహాల ఏర్పాటు కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.4 లక్షలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఖమ్మంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు, భోజనాలు అందజేశామన్నారు. మండలంలో, నియోజకవర్గంలోని గ్రామాల్లో పేదలను ఆదుకునే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తొలుత విగ్రహాల వద్ద శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఫౌండేషన్ ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, సంపత్, గబ్బెట బాబు, నాయకులు పుల్లూరు దామోదర్, మునిత, నల్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు నివాళి

చెన్నారావుపేట : మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పఠాన్ చిన్న మదార్ (50) అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి ఆ పార్టీ నాయకుడు పోలెపల్లి భిక్షపతి, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ చైర్మన్ పాషా, నాయకులు పఠాన్ బొత్త, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య తండ్రి భిక్షపతి(67) అనారోగ్యం మంగళవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ నాయకులు బాల్నె వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, నాయకులు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికల సంఘాలతో ఆత్మస్థైర్యం

దుగ్గొండి : కిశోర బాలికల సంఘాల ఏర్పాటుతో బాలికల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని ఎంపీడీఓ లెక్కల అరుంధతి తెలిపారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో స్నేహ కార్యక్రమంలో భాగంగా బాలికల సంఘాల ఏర్పాటు కోసం వీఏఓలకు మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరానికి ఎంపీడీఓ అరుంధతి హాజరై మాట్లాడారు. 15 నుంచి 18 ఏళ్ల వరకు వయసున్న బాలికలతో ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం బాలికా సంఘాలకు అవసరం కిట్‌లు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఈఓ పద్మజ, ఏపీఎం రాజ్‌కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు లలిత, కోశాధికారి సావిత్రి, ఐసీడీఎస్ లీగల్ కోఆర్డినేటర్ జయరాణి, తరుణి కవిత, హెల్త్ సూపర్‌వైజర్ మనోజ పాల్గొన్నారు.



కిట్‌లు అందిస్తున్న ఎంపీడీఓ అరుంధతి